

ప్రశంసా పత్రాల ప్రదానం

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులు, ఉద్యోగులకు రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందచేశారు. నెల్లూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వాటిని ప్రదానం చేశారు.



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న విద్యాశాఖ అధికారులు, మోహన్‌రావు



నాగశేఖర్, గుర్రప్ప, శాంతకుమారి, విజయకుమార్



రాజ్యలక్ష్మి, అబ్దుల్ ఖాదర్, సుభద్ర, చాణక్య



అనిల్‌కుమార్ యాదవ్, సౌజన్య, సింధూప్రియ, ఘట్టమనేని శ్రీనివాసులు



శ్రీధర్, వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు



రామారావు, కోటేశ్వరరావు, రోశయ్య, ముంగారావు



రవినాయక్, కన్నయ్య, లక్ష్మీనారాయణ, కళ్యాణ్



డాక్టర్ ఫణికుమార్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ మస్తాన్‌బాషా, డాక్టర్ శేషారత్నం



సుధీర్‌బాబు, మాలకొండయ్య, మంజునాథ్, దోర్నాల హరిబాబు



బషీర్, శఖవరపు వేణుగోపాల్, పావని, అబ్దుల్ ఖయ్యూం



విజయకుమార్, ప్రసాద్‌రెడ్డి, బాలమురళీకృష్ణ, రమేష్‌బాబు



అచ్యుతమణి, కృష్ణమూర్తి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వరరావు



కిరణ్, పద్మ, సుధేష్ణ, మస్తాన్ వలీ

మదినిండా మువ్వన్నెలు

- జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు
- ప్రజల్లో ఉప్పొంగిన దేశభక్తి
- ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు

'భారత్ మాతాకీ జై' అన్న నినాదాలు.. జనగణమన అంటూ జాతీయ గీతంతో జిల్లా ప్రజలు ఉప్పొంగారు. దేశభక్తిని చాటుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. దాస్యశృంఖాల నుంచి దేశానికి విముక్తి లభించి 79 వసంతాలు పూర్తయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. యువత, విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. కొందరు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి చాటుకున్నారు. నెల్లూరులోని పోలీసు పరేడు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. మంత్రి పొంగూరు నారాయణ జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు సందేశమిచ్చారు. పోలీసుల ధైర్య సాహసాలు, ఫైర్ సిబ్బంది విన్యాసాలు, విద్యార్థుల ఆటపాటలతో మైదానం కళకళలాడింది. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలను ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

● జిల్లా ప్రగతిని చాటిన శకటాలు

నెల్లూరు (సాంస్కృతికం) : నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని వివరిస్తూ శకటాలను పోటాపోటీగా అలంకరించి, ప్రదర్శించారు. వీటిలో ప్రథమ స్థానం విద్యా శాఖ శకటానికి దక్కింది. ఇక ద్వితీయ బహుమతిని నెల్లూరు కార్పొరేషన్‌కు, తృతీయ బహుమతి జిల్లా పశుసంవర్థక శాఖకు దక్కింది.

● మూడింటికే అవకాశం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తమ ప్రతిభను, దేశభక్తిని చాటేలా పలు విద్యా సంస్థల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు కోసం దాదాపు 30 రోజులుగా సాధన చేస్తారు. కనీసం 6, 7 పాఠశాలలకు జిల్లా కేంద్రం పోలీస్ పెరేడ్ మైదానంలో అవకాశం కల్పించడం పరిపాటి. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ నిర్వాహక కమిటీ 3 పాఠశాలలకే ప్రదర్శనల అవకాశం కల్పించడం తీవ్ర నిరుత్సాహపరిచింది. అలాగే స్థానిక కళాకారులకు శ్రీవెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో ప్రదర్శనలకు జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో కల్పించేవారు. అయితే, మూడేళ్లు ఆ ప్రదర్శనలూ జరగడం లేదు. మైదానంలో కోవూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రశంసలు దక్కాయి. కావలి ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు జయహో భారత్, దేశభక్తి గీతాన్ని ఆలపిస్తూ నృత్య ప్రదర్శన చేశారు. నెల్లూరు ఇస్కాన్ సిటీ ఎస్ఆర్‌కే నెక్స్ట్ జనరేషన్ స్కూల్ విద్యార్థుల విన్యాసాలూ ఆకట్టుకున్నాయి. కాగా, మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తూ...



దుత్తలూరు సెంటర్‌లో జాతీయ రహదారిపై 400 అడుగుల జెండాతో విద్యార్థుల మానవహారం





నెల్లూరులో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



నెల్లూరు : పోలీస్ పరేడు మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు



ప్రథమ బహుమతి అందుకున్న విద్యా శాఖ శకటం

స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

- అందుకు తగ్గట్టుగా జిల్లా విజన్ డాక్యుమెంట్
- ఏటా 15 శాతం వృద్ధిరేటు సాధన లక్ష్యం
- 14,820 ఎకరాల్లో బిందు, తుంపర్ల సేద్యం
- మాజీ సైనికులకు 180 ఎకరాల భూ పంపిణీ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి నారాయణ

- వివరాలు 8లో..





కందుకూరులో నారీమణులతో ఎమ్మెల్యే ఇంటూరి

బుచ్చిరెడ్డిపాళెంలో మహిళలకు జీరోఫేర్ టికెట్ ఇస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి



అట్టహాసంగా 'స్త్రీశక్తి' పథకం ప్రారంభం

బస్సుల్లో ఇక మహిళలకు ఉచిత ప్రయాణం

జిల్లావ్యాప్తంగా ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

నారీమణులకు జీరో ఫేర్ టికెట్ల అందజేత



బస్సుకు జెండా ఊపుతున్న మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, కోటంరెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు

ఆడపడుచుల్లో ఆనందం

- నెల్లూరులో మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిలు శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు ప్రధాన బస్టాండులో స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు అందజేశారు.
- కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పచ్చజెండా ఊపి బస్సును ప్రారంభించారు. మహిళలతో కలిసి కొంతదూరం ప్రయాణించారు.
- కావలిలో ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డిపాళెంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పథకాన్ని ప్రారంభించారు.
- ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఉచిత బస్సు ప్రయాణం ఆడపడుచుల్లో ఎనలేని సంతోషాన్ని, ఉత్సాహాన్ని నింపింది. స్త్రీశక్తి పథక ప్రారంభంతో శుక్రవారం జిల్లా అంతటా పండుగ వాతావరణం నెలకొంది.

నెల్లూరు, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) నిబంధనల ప్రకారం బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే హక్కు (ఆన్ డ్యూటీ అయితే తప్ప) ఆ సంస్థ చైర్మన్‌కు కూడా లేదు. ఈ రోజుల్లో బస్సు ఎక్కేవారు లేరు కానీ ఒక వేళ ఎక్కితే ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా పైసలిచ్చి టిక్కెట్టు కొనాల్సిందే. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీరెవరికీ లేని హక్కును ఆడపడుచులకు కల్పించారు. స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు పైసా ఖర్చుపెట్టే పనిలేకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా వెళ్లే అవకాశాన్ని కల్పించారు. ఈ పథక ప్రారంభంతో ఆడపడుచుల స్వావలంబన విషయంలో చంద్రబాబు మరో రికార్డు సృష్టించారు. 1999-2009 మధ్య కాలంలో చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటు ఒక ఉద్యమంలా జరిగాయి. మహిళలను ఆర్థిక శక్తులుగా చేయడానికి ఆ రోజు చంద్రబాబు వేసిన బీజం ఈనాడు వటవృక్షమైంది. ఆర్థిక లావాదేవీల్లో డ్వాకా సంఘాలు కీలకంగా ఎదిగాయి. ఇప్పుడు ఆడపడుచులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా ప్రత్యేక గౌరవం కల్పించారు. కుటుంబ వ్యవహారాల్లో, వృత్తి, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మహిళలు మరింతగా దూసుకుపోవడానికి ఈ స్త్రీశక్తి పథకం చేదోడుగా మారనుంది. భవిష్యత్తులో అన్ని రంగాల్లో మహిళలు మరింత ఎదగడానికి దోహదపడే ఈ పథకం సమాజంలో పెనుమార్పులు తీసుకురానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో కల్పించిన ఉచిత ప్రయాణాన్ని మహిళలు తమకు దక్కిన ప్రత్యేక గౌరవంగా గుర్తిస్తున్నారు. పథకం ప్రారంభం సందర్భంగా శుక్రవారం సాయంత్రం జిల్లావ్యాప్తంగా మహిళలు పండుగ చేసుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించడాన్ని తెలుగుదేశం ప్రజాప్రతినిధులు గర్వంగా భావించారు



పొదలకూరు : బస్సుకు పచ్చజెండా ఊపుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



కావలి : మహిళలతో కలిసి జీరో ఫేర్ టికెట్ చూపుతున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



ఉచిత ప్రయాణం.. నమ్మలేకున్నా

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. మా బంధువుల ఇళ్లకు వెళ్లి తిరిగి వచ్చే సరికి చార్జీలకే రూ. వందలు ఖర్చు అవుతాయి. అలాంటిది ఇప్పుడు బస్సు ఎక్కి గుర్తింపు కార్డు చూపితే ఉచితంగా ప్రయాణం చేయవచ్చా!? ఈ మాటే ఆనందాన్ని ఇస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణం అందించిన ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- ఎం మంజుల

శభాష్..!





సీఎం నుంచి ప్రశంసాపత్రం, మెడల్ అందుకుంటున్న ప్రిన్సిపాల్ శ్రీవెంకటేశ్వర్, ఇన్‌స్పెక్టర్ శ్రీహరిరావు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) / వలేటివారిపాలెం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకుగాను జిల్లాకు చెందిన ఇద్దరికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసాపత్రాలు అందజేశారు. విజయవాడ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నెల్లూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ అక్కిశెట్టి శ్రీహరిరావు సీఎం నుంచి ఇండియన్ పోలీసు మెడల్ అందుకున్నారు. అలాగే వలేటివారిపాళెం మండలం చుండి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవెంకటేశ్వర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ముఖ్యమంత్రి నుంచి ప్రశంసాపత్రం పొందారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	120
స్కిన్ చికెన్	220
స్కిన్‌లెస్	244

కోడిగుడ్ల ధర (100): 505

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9539
వెండి కిలో ధర	రూ. 116900
వెండి ఒక గ్రాము	రూ.119.90

సౌత్‌మోపూరులో మాతమ్మ జాతర

నెల్లూరురూరల్, ఆగస్టు, 15,(ఆంధ్రజ్యోతి) : మండలంలోని సౌత్‌మోపూరులో శుక్రవారం మాతాపరమేశ్వరి అమ్మవారి జాతర ప్రారంభమైంది. మొదటగా గ్రామ సరిహద్దుల్లో గెమిటి తోరణాలు కట్టి జాతర మొదలైనట్లు చాటింపు వేశారు. అనంతరం బుట్టలో బంగారు వస్తువులను ఉంచి తప్పెట్లతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతైన మోపూరమ్మ ఆలయంలో ఉంచారు. సాయసంధ్యవేళలో మలివిడత తప్పెట్లతో వెళ్లి బుట్ట బంగారాన్ని తీసుకువచ్చి మాతమ్మ ఆలయంలో ఉంచారు. అమ్మవారికి విశేష అభిషేకాలు, పూజలు చేశారు. శనివారం మేడ ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయవర్గాలు వెల్లడించాయి.



విద్యాశాఖ శకటంలో పాల్గొన్న శ్రీమేథ పాఠశాల విద్యార్థులు

విద్యా శకటంలో 'శ్రీమేథ' విద్యార్థులు

నెల్లూరు(విద్య), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : నగరంలోని పోలీసు కవాతు మైదానంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో శ్రీమేథ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు విద్యాశాఖ శకటం తరఫున పాల్గొన్నా రు. ఆ శకటానికి మొదటి బహుమతి రావటం హర్షణీయమని స్కూల్ కరస్పాండెంట్ కొండారెడ్డి అన్నారు. ఈ అవకాశం కల్పించిన డీఈవో బాలాజీరావుకు, విద్యాశాఖ, సర్వశిక్ష అభియాన్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ సింహపురి డే స్కూల్లో వేడుకలు

నగరంలోని శ్రీ సింహపురి డే స్కూల్‌లో డాక్టర్ టీ రమణయ్య జెండా వందనం చేశారు. డాక్టర్ పీ మల్లి కార్జునరావు ఆ స్కూల్‌లో నూతనంగా ప్రారంభించిన బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించారు. డాక్టర్ కేఎస్ రాజు నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను, ఏసీ క్లాస్ రూములను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వై మోహన్‌రాజు, హరి, శ్రీనివాస్, సుందరి, జ్యోతి, బిందు, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జెండా పండుగ

● కార్యాలయాలు, విద్యాలయాల్లో వేడుకలు

నెల్లూరు(హరనాథపురం/విద్య/స్టోన్‌హౌస్‌పేట/వైద్యం/సాంస్కృతికం), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిపాలనా కేంద్రమైన కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, జిల్లా కోర్టులో ప్రధాన న్యాయాధికారి జీ శ్రీనివాస్, జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, పోలీసు కార్యాలయంలో ఎస్పీ కృష్ణకాంత్, నుడా కార్యాలయంలో చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు కార్పొరేషన్ ఆఫీసులో మేయర్ స్రవంతి జెండాను ఎగురవేశారు. మిగిలిన ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాల్లో ఆయా శాఖల అధ్యక్షులు, అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ జెండా వందనం చేశారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇక, నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, శరణాలయాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

● హరివిల్లు క్రియేషన్స్‌కు అవార్డు

హరివిల్లు క్రియేషన్స్ కల్చరల్ సొసైటీ వారు సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం చేస్తున్న సందర్భంగా ఆ సొసైటీకి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డు లభించింది. పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో ఆ సొసైటీ వ్యవస్థాపకుడు, టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దోర్నాల హరిబాబుకు మంత్రి నారాయణ ప్రశంసాపత్రం అందచేశారు.



టీడీపీ జిల్లా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అజీజ్, బీద, పెళ్లకూరు, ఇతర నాయకులు

మద్యం విక్రయాలపై దాడులు

నెల్లూరు(క్రైం) ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అనధికార మద్యం విక్రయాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు-1 అధికారులు శుక్రవారం దాడులు చేశారు. నెల్లూరు రూరల్ మండలం వావిలేటిపాడులోని ఓ చెట్టు వద్ద అక్రమంగా మద్యం అమ్ముతున్న కే రమణయ్యను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 9 క్వార్టర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ ఎస్ ప్రభాకర్‌రావు, కానిస్టేబుళ్లు రత్నం, రాజాజీ పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి ఒకరి మృతి

నెల్లూరు(క్రైం), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): నెల్లూరులోని బుజబుజ నెల్లూరు సమీపంలో శుక్రవారం నడిచే రైలు నుంచి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి జారిపడ్డాడు. గమనించిన రైల్వే ట్రాక్‌మెన్ జీ భార్గవ్‌బాబు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతదేహంపై నలుపురంగు ఫుల్‌హ్యాండ్స్ టీషర్టు, అదే రంగు నైట్ ప్యాంట్ ఉన్నాయి. రైల్వే ఎస్‌ఐ హరిచందన మృతదేహాన్ని పరిశీలించి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి మరొకరు...

రైలుకిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం తెల్లవారు జామున నెల్లూరులో జరిగింది. 40 నుంచి 45 ఏళ్ల వ్యక్తి మరణించాడు. మృతదేహంపై తెలుపు గులాబీరంగు హాఫ్ హ్యాండ్స్ చొక్కా, నలుపురంగు జీన్స్ ప్యాంటు ఉన్నాయి. ఎస్‌ఐ హరిచందన మృతదేహాన్ని పరిశీలించి జీజీహెచ్ మార్చురీకి తరలించారు.

'వాత్సల్య'కు రూ.5 లక్షల విరాళం

నెల్లూరు(హరనాథపురం), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు శుక్రవారం వారి నివాసంలో జనహిత-వాత్సల్య అనాథ శరణాలయానికి రూ.5లక్షల విరాళం అందించారు. ఈ మేరకు చెక్కును శరణాలయం ఆర్గనైజింగ్ కార్యదర్శి జీవీ సాంబశివరావుకు అందచేశారు.

మహిళల సంతోషం కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం

ఉచిత ప్రయాణానికి 429 బస్సులు
మంత్రి నారాయణ వెల్లడి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మహిళల సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎత ఖర్చు అయినా భరిస్తుందని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ ప్రధాన బస్టాండులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డిలతో కలిసి మంత్రి నారాయణ 'స్త్రీశక్తి' బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆ బస్సుల్లో నగర వీధుల్లో ప్రయాణించారు. ప్రతి సెంటర్‌లో మహిళలు బస్సులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రధాన బస్టాండులో మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 429 ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తతన్నట్లు చెప్పారు. జిల్లాలో ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని, మహిళల సంతోషాన్ని బస్సు ప్రయాణంలో స్వయంగా చూశామని అన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కిందన్నారు. ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ఆత్మాభిమానం కోసం స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ స్రవంతి, ఆర్టీసీ జోనల్ ఈడీ నాగేంద్రప్రసాద్, డీపీటీవో షేక్ షమీమ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, భానుశ్రీ, విజయభాస్కర్‌రెడ్డి, డిపో మేనేజర్లు ఎమ్ సునీత, ఎస్‌కె కరిముస్నీసా తదితరులు పాల్గొన్నారు.



బస్సులో ప్రయాణిస్తున్న మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి

● సూపర్ సిక్స్.. సూపర్ హిట్ : సోమిరెడ్డి

పొదలకూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రభుత్వం మరో కీలక హామీని నెవరేర్చిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పొదలకూరు పంచాయతీ బస్టాండ్ ఆవరణంలో మహిళలకు ఉచిత బస్సు (స్త్రీశక్తి) పథకాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించా రు. పంచాయతీ బస్టాండ్ నుంచి గేట్ సెంటర్ వరకు మహిళలతో కలిసి ఆయన ప్రయాణించారు. కార్యక్ర మంలో టీడీపీ నాయకులు తలచీరు మస్తాన్‌బాబు, బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు పాల్గొన్నారు.

● స్త్రీశక్తి పథకం.. మహిళలకు వరం!
- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: స్త్రీశక్తి పథకం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు వరమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిలో ఆమె శుక్రవారం స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించి ఆధార్‌కార్డు నంబర్లతో ఉచిత ప్రయాణానికి టిక్కెట్లు కొట్టి మహిళలకు అందజేశారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు ఎమ్మెల్యేతో పాటు జొన్నవాడకు వెళ్ళి కామాక్షితాయిని దర్శించుకుని తిరిగి బుచ్చికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తైదువులకు శ్రావణ శుక్రవారం సారెను అందజేశారు.

గుండెల నిండా.. మువ్వన్నెల జెండా!

వాడవాడలా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం

వెంకటాచలం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం సర్వేపల్లి, కోవూరు నియోజక వర్గాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

టీడీపీ ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చేసుకుంటున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి తెలిపారు. వెంక టాచలంలోని జడ్పీ హైస్కూల్, చవటపాళెం సొసైటీ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ మంత్రి పరసా వెంక టరత్నం, టీడీపీ మండలాధ్యక్షుడు కట్టంరెడ్డి రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ రావూరి రాధా కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాలెం: నేటి విద్యార్థులే దేశ భవితకు పునాదులని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బుచ్చిలోని డీఎల్‌ఎన్‌ఆర్ హైస్కూలు ఆవరణలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బుచ్చి నగర పంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ జాతీయ జెండా ఎగురవేశారు. కమిషనర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వవ్వేరు బ్యాంకు, డీఎల్‌ఎన్‌ఆర్ హై స్కూలు వ్యవస్థాపకుల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు.

వెంకటాచలం : మహనీయుల త్యాగాల ఫలితంగా స్వేచ్ఛగా జీవిస్తున్నామని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. వీఎస్‌యూలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ పాల్గొన్నారు.

కొడవలూరు : మండలంలోని కమ్మపాలెం పంచాయతీ పరిధిలోని అల్హా మెరైన్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.



వెంకటాచలం: జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



బుచ్చి: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

మనుబోలు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, బ్యాంకులలో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ ప్రదీప్, మండలపరిషత్ కార్యాల యంలో ఎంపీపీ వజ్రమ్మ, పోలీస్ స్టేష న్‌లో ఏఎస్‌ఐ విశ్వనాథ్‌లు జెండాను ఆవిష్కరించారు. త్యాగధనుల సేవలను కొనియాడారు.

ముత్తుకూరు : అదానీ కృష్ణపట్నం పోర్టు సమీప గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని పోర్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్‌పటేల్ తెలిపారు. కృష్ణపట్నం ఓడరేవులో స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. కార్యక్రమంలో సీఈవో సతీమణి చాందిని పటేల్, తల్లి జవెర్బెన్ పటేల్, కుమారుడు యశ్‌పటేల్, పోర్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

కోవూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలపరిధిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి చైతన్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయమూర్తి కృష్ణయ్య, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ పార్వతి జాతీ య పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సీహెచ్ సుబ్బయ్య, పోలీసు సర్కిల్ కార్యాల యంలో సుధాకర రెడ్డి, ఎస్‌ఐ రంగ నాథ్‌గౌడ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సి పాల్ డాక్టర్ లక్ష్మీప్రసన్న పతాకాన్ని ఎగుర వేశారు.

విడవలూరు: తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీపీ ఏకుల శేషమ్మ, ఎంపీడీఓ నగేష్ కుమారి, ఈస్ట్రన్ చానల్ డీసీ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, నాయకులు సత్యవోలు సత్యంరెడ్డి ఎంపీటీసీ చలంచర్ల కామేశ్వరిలు జాతీయ జెండాను ఎగుర వేశారు.

రాపూరు: శుక్రవారం తహసీల్దారు కార్యాలయంలో లక్ష్మీనరసింహం, ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధికారిణి మారెళ్ల భవానీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ వెంకటరాజేష్, విద్యుత్ ఉపకేంద్రంలో ట్రాన్స్‌కో ఏఈ కార్తీక్ జాతీయ జెండాను ఆవిష్క రించారు.

సైదాపురం : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెంచలమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్ర, జెండాను ఆవిష్కరించారు.

పొదలకూరు : తహసీల్దారు శివబాలకృష్ణ, పోలీస్‌స్టేషన్‌లో సీఐ శివరామకృష్ణ, ఎస్‌ఐ హనీఫ్, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, మహమ్మదాపురం పీహెచ్‌సీలో డాక్టర్ నరసింహరావు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ శోభమ్మ, టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు జాతీయ జెండా ఎగరవేశారు.

చవటపాలెంలో అక్రమ మద్యం పట్టివేత

వెంకటాచలం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చవటపాలెం గ్రామంలో స్వాతంత్ర్య దిన్సోతవం రోజే అక్రమ మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వెంకటాచలంలో ఉన్న మందాకిని వైన్ షాప్ నుంచి బెల్టు దుకాణానికి తరలిస్తున్న రూ.6500 విలువ చేసే 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు మందాకినీ శీనయ్య మద్ధతుతో మద్యం బాటిళ్ల కొనుగోలు చేసినట్లు నిందితుడు ఒప్పుకోగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అంజనేయులు తెలిపారు.

రైతులకు మెరుగైన సేవలందించాలి

త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

బుచ్చిరెడ్డిపాళెం, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): బుచ్చి కో ఆపరేటివ్ రూరల్ బ్యాంకు, వవ్వేరు కో ఆపరేటివ్ రూరల్ బ్యాంకు, దామరమడుగు సొసైటీ (పీఏసీఎస్)లు రైతులకు మెరుగైన సేవలందించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు. శుక్రవారం బుచ్చిరెడ్డిపాళెంలోని ఓ కల్యాణ మండపంలో బుచ్చి, వవ్వేరు, దామరమడుగు కో ఆపరేటివ్ సొసైటీ (పీఏసీఎస్)ల త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, జిల్లా సహకార బ్యాంకు అధికారి గుర్రప్ప ఆధ్వర్యంలో జరిగింది. బుచ్చి వ్యవసాయ పరపతి సంఘం చైర్‌పర్సన్‌గా ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్‌పర్సన్‌గా దొడ్ల విజయలక్ష్మి, దామరమడుగు సొసైటీ చైర్‌పర్సన్‌గా రెణగల్ల సిద్దార్థ ప్రమాణస్వీకారం చేశారు. బుచ్చి బ్యాంకు డైరెక్టర్లుగా కోనంకి కృష్ణయ్య, మాచవరం శ్రీనివాసులు, వవ్వేరు బ్యాంకు డైరెక్టర్లుగా మద్దెసాని మాల్యాద్రి యాదవ్, కోవూరు పద్మ, దామరమడుగు సొసైటీ డైరెక్టర్లుగా గండవరపు లక్ష్మయ్య, సింగిరి రాఘవేంద్రరావు ప్రమాణ స్వీకారం చేశారు. రైతులకు వరి సేకరణలో గిట్టుబాటు ధర అందేలా చైర్‌పర్సన్లు సహకరించాలని రైతుల తరఫున పి. అమర్నాథరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, బ్యాంకు వ్యవస్థాపకులు దొడ్ల వెంకట రమణారెడ్డి, జానకమ్మ, టీడీపీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కాసా శ్రీనివాసులు, జనసేన నాయకులు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

మాతమ్మ విగ్రహ ప్రతిష్ఠ

మనుబోలు : పిడూరులోని మిక్సడ్ కాలనీలో నిర్మించిన మాతమ్మ ఆలయంలో మాతమ్మ విగ్రహ ప్రతిష్ఠకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. వేదపండితులు సోమరాజుపల్లి సాయిసునీల్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.



విజయవాడలో శుక్రవారం జరిగిన ఎట్ హోమ్ (తేనేటి విందు) కార్యక్రమంలో గవర్నర్ నజీర్‌తో కరచాలనం చేస్తున్న డాక్టర్ పోకల రవి



భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన

కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయంలో శ్రావణమాసం నాల్గవ శుక్రవారం పురస్కరించుకుని లక్ష కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా తొలుత వేదపండితుల ఆధ్వర్యంలో స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు నిర్వహించారు. అనంతరం బద్వేల్‌కు చెందిన కనుమళ్ల సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో 11మంది వేదపండితులు కామాక్షి దేవికి ముత్తయిదువులచే సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలతో భక్తులు తరలివెళ్ళి పెన్నానది జలాల్లో నిమజ్జనం చేశారు. దీంతో పెన్నానది జలాలు ఎరుపెక్కాయి. నిమజ్జనం అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నప్రసాద వితరణకు సిద్దీపురం గ్రామానికి చెందిన సూరా శ్రీనివాసులురెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

- సంగం (ఆంధ్రజ్యోతి)

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు



పెంచలకోన క్షేత్రంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున ఆదిలక్ష్మీ అమ్మవారికి అమృతాభిషేకాలు, సాయంత్రం ప్రాకారోత్స వం జరిపి అనంతరం శ్రీవారి నందనవనంలో సామూహిక కుంకుమార్చన వైభవంగా నిర్వహించామని ఈవో పి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆలయ ఈవో ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

- రాపూరు, (ఆంధ్రజ్యోతి)

ఘనంగా రాపూరమ్మ జాతర ప్రారంభం

రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ జాతర శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. తొలుత అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద గొల్ల, పెద్ద కాపునకు వెలుగోటి కుటుంబీకులు తొలి ఆహ్వానం పలికారు. అనంతరం ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలోని పెద్ద చెరువు రెండో అలుగు వద్దనున్న వేపచెట్టు వద్ద అమ్మ ఉండడంతో సాయంత్రం వెలుగోటి కుటుంబీకులు, పురప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని వేపచెట్టుకు పూజలు చేసి అక్కడే పొంగళ్లు పెట్టి అమ్మవారిని ఆహ్వానించారు. మాతమ్మ చిందులు, కొమ్ములోళ్ల వాయిద్యాలతో కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రావడంతో జాతర ఆహ్వానం అందుకున్న రాపూరు వాసులు, బంధువులు, స్నేహితులు చేరుకోవడంతో సందడి నెలకొంది.

- రాపూరు, (ఆంధ్రజ్యోతి)



స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

- అందుకు తగ్గట్టుగా జిల్లా విజన్ డాక్యుమెంట్
- ఏటా 15 శాతం వృద్ధిరేటు సాధన లక్ష్యం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి నారాయణ

2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. అందుకు తగ్గట్టుగా జిల్లా విజన్ ప్లాన్‌తోపాటు నియోజకవర్గాల విజన్ డాక్యుమెంట్లు రూపొందించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోస్తవం సందర్భంగా నగరంలోని పోలీసు కవాతు మైదానంలో జరిగిన వేడుకలకు మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, శాంతికపోతాలను గాలిలోకి వదిలారు. అనంతరం మంత్రితో పాటు కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్పీ జీ కృష్ణకాంత్‌లు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు.

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ప్రసంగిస్తున్న మంత్రి నారాయణ, వేదికపై కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్



వేడుకలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

"పేదరికం లేని రాష్ట్రాన్ని తయారు చేయడంలో భాగంగా పీ4 విధానాన్ని తీసుకొచ్చాం. దీనిద్వారా జిల్లాలో 38,465 బంగారు కుటుంబాలను మార్గదర్శకుల ద్వారా దత్తత తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో జిల్లా జీడీపీ రూ.69,491 కోట్లుగా ఉంది. ఇకపై ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నాం. రాబోయే ఐదేళ్లలో రూ.1.42 లక్షల కోట్లకు జిల్లా జీడీపీ చేరుతుందని అంచనా వేస్తున్నాం.

● రైతులకు అండగా ప్రభుత్వం

పీఎం కిసాన్ పథకం కింద 1.68 లక్షల మంది రైతులకు, అన్నదాత సుఖీభవ పథకం కింద 1.96 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.132 కోట్లను జమ చేశాం. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 1454 మంది రైతులకు రూ.6.80 కోట్ల విలువైన యంత్ర పరికరాలను రూ.2.83 కోట్ల సబ్సిడీతో అందించాం. 80 శాతం సబ్సిడీతో 33 వ్యవసాయ డ్రోన్లను పంపిణీ చేశాం. నేషనల్ మిషన్ ఫర్ ఎడిబుల్ ఆయిల్-ఆయిల్ ఫామ్ పథకం కింద రూ.7.62 కోట్ల రాయితీని 3685 మంది రైతుల ఖాతాల్లో జమ చేశాం. ఈ సంవత్సరంలో 14820 ఎకరాల్లో బిందు, తుంపర్ల సేద్య పరికరాలు అమర్చేందుకు నిర్ణయించాం.

● నెల్లూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటు

స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ దేశ స్థాయిలో 37వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించింది. నెల్లూరులో 12 మెగావాట్ల వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు జిందాల్ ఏజెన్సీకు పనులు అప్పగించాం. కార్పొరేషన్‌లో 22 పార్కులను రూ.3.24 కోట్లతో పునఃనిర్మించి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశాం. స్మార్ట్ స్ట్రీట్ -వెండింగ్ మార్కెట్ పథకం కింద నెల్లూరు మైపాడు రోడ్డులో రూ.9 కోట్లతో 30 కంటైనర్లలో 120 షాపులను ఏర్పాటు చేశాం.

అదనపు ఆయకట్టుకు కృషి

సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్ - 1 పనులు ఇప్పటి వరకూ 62 శాతం పూర్తయ్యాయి. ఫేజ్-2 కింద దుత్తలూరు, వింజమూరు, ఉదయగిరి, మర్రిపాడు మండలాల్లో 46,453 ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేసేందుకు రూ.649 కోట్లతో పనులు జరుగుతున్నాయి. రూ.632 కోట్లతో ఉత్తర కాలువ వెడల్పు పనులు జరుగుతున్నాయి. సోమశిల అప్రాన్ పునరుద్ధరణ పనులు 32 శాతం పూర్తయ్యాయి. సోమశిల ప్రాజెక్టు మరమ్మతుల కోసం రూ.3.87 కోట్లు మంజూరై టెండర్ల దశలో ఉన్నాయి. ఎస్‌డీఎంఎఫ్ పథకం కింద 467 పనులకు రూ.43.50 కోట్లు మంజూరు కాగా అందులో రూ.21.27 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి.

మాజీ సైనికులకు 180 ఎకరాలు

దేశ రక్షణలో పాలుపంచుకున్న మాజీ సైనికులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. జిల్లాలో 55 మందికి సుమారు 180 ఎకరాల భూమిని పంపిణీ చేశాం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 186 మంది బాధితులకు రూ.2.82 కోట్లను నష్ట పరిహారం కింద అందించాం. రామాయపట్నం పోర్ట్ నిర్మాణానికి 822 ఎకరాలు, ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణానికి 3995 ఎకరాలు సేకరించాం. మిషన్ పాట్ హోల్ కింద రూ.19.30 కోట్లతో 150 రోడ్ల పనులు పూర్తయ్యాయి. బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఫేజ్-2 కింద రూ.4.50 కోట్లతో 9 పనులు మంజూరు కాగా వాటిలో ఇప్పటికే మూడు పనులు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో 6,776 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం. సైబర్ నేరాల ద్వారా రూ.2.54 కోట్లు రికవరీ చేసి బాధితులకు అందించాం.

తృప్తి క్యాంటీన్‌ను రూ.16.40 లక్షలతో నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేశాం.

● అందరి సహకారంతో అభివృద్ధి

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్న సీఎం చంద్రబాబుకు జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జిల్లాను ప్రగతి పథంలో నడిపించడానికి అందరూ తమవంతు సహకారి అందించాలని ఆశిస్తున్నాను" అంటూ మంత్రి నారాయణ ప్రసంగం ముగించారు. ఈ వేడుకల్లో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ పొట్లూరు స్రవంతి, ఎంపీ బీద మస్తాన్‌రావు, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కాలుష్య నియంత్రణమండలి చైర్మన్ పీ కృష్ణయ్య, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కే కార్తీక్, మున్సిపల్ కమిషనర్ వైవో నందన్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి

● వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల

రాపూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల అన్నారు. శుక్రవారం సాయంత్రం రాపూరు ఆర్టీసీ డిపోలో మహిళలకు ఉచిత బస్సు పథకంలో బస్సులను ప్రారంభించారు. తొలుత మహిళలకు నేరుగా కురుగొండ్ల రామకృష్ణ ఉచిత బస్సు టికెట్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వెంకటగిరి ఇన్‌చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు, ఆర్టీసీ డిపో మేనేజర్ అనిల్‌కుమార్, మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, జడ్పీటీసీ సభ్యురాలు చిగురుపాటి ప్రసన్న, టీడీపీ నాయకులు నల్లవడ్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మధు రెడ్డి, ముక్తార్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్, జనసేన మండల అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి, యూనియన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు ఉచిత టికెట్ ఇస్తున్న కురుగొండ్ల రామకృష్ణ

విద్యుత్ బిల్లుల మోత.. మధ్యతరగతికి వాత!

- వివిధ రకాల చార్జీల పేరుతో ట్రాన్స్‌కో అదనపు వసూలు
- బిల్లులు చూసి గగ్గోలు పెడుతున్న సామాన్య ప్రజానీకం

ఈ విద్యుత్ బిల్లు చూశారా!? వినియోగదారుడు వాడిన యూనిట్లకు కేటగిరీ ప్రకారం ట్రాన్స్‌కో సంస్థకు చెల్లించాల్సిన బిల్లు నగదు రూ.1557. అయితే, ఈ బిల్లులో అదనపు వసూళ్ల కింద ఫిక్సెడ్‌చార్జీల పేరుతో రూ.225, కస్టమర్‌చార్జీ రూ.45, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూ.200, సర్‌చార్జీ రూ.150, ఐకా, ట్రూఅప్, ఎఫ్‌పీపీ తదితరాల కింద రూ.161.56 ఇవన్నీ కలుపుకుంటే రూ.2340 అయ్యింది.

ఇది మచ్చుకు ఓ ఉదాహరణ మాత్రమే. ఇలా ప్రతి మధ్యతరగతి కుటుంబం బిల్లులు చూసి అవాక్కవుతున్నాడు. "వామ్మో ఇదేం కరెంటు బిల్లు నాయనా. ముట్టుకుంటేనే షాక్ కొడుతోంద'ని బేజారవుతున్నాడు. ఎన్డీఏ కూటమి ప్రతిపక్షంలో ఉండగా తాము అధికారంలోకి వస్తే కరెంటు బిల్లులు తగ్గిస్తామని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు ఎన్నికల ప్రచారంలో వెల్లడించారు. అయితే, ఇప్పటికి 14నెలలు పూర్తయినా బిల్లులు మాత్రం యథాప్రకారమే వస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. వివిధ వర్గాలకు చెందిన పేదలకు, చేతివృత్తుల వారికి కొన్ని యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతోంది. మధ్య తరగతి వారికి మాత్రమే బిల్లుల భారం తడిసి మోపెడవుతోంది. ఈ వర్గం ప్రతీ రూపాయి లెక్క చూసి ఖర్చు చేస్తే తప్ప నెల గడవదు. పెట్రోల్, నిత్యావసరాలు, ఇంటి అద్దె, ఇతర ఖర్చులు, వివిధ రకాల ఫీజులు ఇలా లెక్కలు వేసి నెలవారీ జీవనం సాగించాలి. రోజురోజుకు ఎగబాకి వస్తున్న కరెంటు బిల్లును సగటువేతన జీవి కుమిలిపోతున్నాడు.

- జలదంకి, (ఆంధ్రజ్యోతి)



MIN/ENERGY CHRGS	1557.50
TOD Charges	0.00
FIXED CHARGES	225.00
CUSTOMER CHARGES	45.00
ELECTRICITY DUTY	200.00
INTEREST ON ED	0.94
SURCHARGE	150.00
GRID CHARGES	0.00
SHORT FALL/PMSG	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TRUE-UP (36/36)	31.76
FPPCA Charges (11/22)	25.88
FPPCA Charges (07/23)	21.25
FPPCA Charges (05/25)	82.40
Loss/Gain (+ / -)	0.27
GOVT SUBSIDY	0.00
BILL AMT	2340.00
ARREARS	0.00
TOTAL DUE	2340.00

విద్యుత్ బిల్లులో అదనపు వసూలు ఇలా..

ఇబ్బడిముబ్బడిగా పెంచేస్తున్నారు



విద్యుత్ బిల్లులు ప్రతి నెలా అంతకంతకూ పెరుగుతోంది. వాస్తవంగా విద్యుత్ వాడకం ప్రకారం బిల్లు చెల్లించేందుకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ వివిధ రకాల చార్జీలు మాపై మోపుతున్నారు. అదనంగా 50శాతం ప్రతి నెలా వసూలు చేస్తున్నారు. విద్యుత్‌బిల్లులు కట్టాలంటే మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. రాష్ట్రప్రభుత్వం ఈ అదనపు చార్జీల విషయంలో పునరాలోచించాలి.

- చేవూరి పాపిరెడ్డి, ముసునూరు, కావలి పట్టణం

గాంధీ ఆశ్రమంలో స్వాతంత్ర్య వేడుకలు

నెల్లూరు (సాంస్కృతికం) ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పల్లెపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సాయిరాం ఇంగ్లీషు మీడియం స్కూల్ ఉపాధ్యాయులు, 300 మంది విద్యార్థులు కొత్త కాలువ సెంటర్ నుంచి పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం వరకు 150 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి పాటలు, నినాదాలతో దేశభక్తినీ, జాతీయ స్ఫూర్తిని నింపారు. ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి ఆశ్రమ కమిటీ సభ్యులు కందికట్టు రాజేశ్వరి, విజయశ్రీ, సాయిరాం స్కూల్ డైరెక్టర్ రాధారాణి, బీజేపీ మండల అధ్యక్షుడు కైలాస శ్రీనివాసులు రెడ్డి, ఖాదీ వస్త్రాలు, నూలుమాలలు సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొణకకనకమ్మ విగ్రహానికి ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల, సాయిరాం స్కూల్ ఉపాధ్యాయులు పట్టువస్త్రాలు, పూలమాలలు సమర్పించారు. నెల్లూరు రవీంద్రరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్వహస్తాలతో ప్రారంభించిన పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమంలో స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆశ్రమ కో కన్వీనర్, తదితరులు

పెళ్లికి వచ్చి పరలోకాలకు...

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మనుబోలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): బంధువుల పెళ్లికి వచ్చి ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించిన సంఘటన మండలకేంద్రమైన మనుబోలు జాతీయరహదారిపై గురువారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు రూరల్ మండలం పాత వెల్లంటి గ్రామానికి చెందిన పాతేపి రాజేష్ గురువారం రాత్రి మనుబోలుకు వచ్చాడు. శుక్రవారం వేకువ జామున ముహూర్తం ఉండడంతో రాత్రి అక్కడే భోజనం చేశాడు. సర్వీస్ రోడ్డుపై నడుచుకుంటూ నెల్లూరు - గూడూరు బైపాస్ దాటే క్రమంలో నెల్లూరు నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొంది. పది అడుగుల మేర రోడ్డుపై ఈడ్చుకెళ్లడంతో రాజేష్ తలకు బలమైన గాయమైంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంజీవయ్య కాలనీ వాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ. శివరాకేష్ సంఘటన స్థలానికి చేరుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి మూడేళ్ల క్రితం వివాహమైంది. పిల్లలు లేరు. బంధువులు గూడూరు ఏరియా ఆసుపత్రికి చేరుకుని రాజేష్ మృతదేహం వద్ద బోరున విలపించారు.

బావిలో పడి యువకుడి మృతి

కొండాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గరిమెనపెంటలో ఓ యువకుడు ప్రమాదవశాత్తు నేల బావిలో పడి మృతి చెందాడు. ఎస్ఐ మాలాద్రి తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా వెలుగోడు మండలం, బోయరేగడి గూడూరుకు చెందిన పిక్కిలి మనోహర్(22) గరిమెనపెంటలో బంధువుల ఇంటికి వచ్చాడు. గురువారం రాత్రి మల విసర్జన కొరకు బయటకు వచ్చి దగ్గర్లో ఉన్న నేల బావి వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు చీకటిలో బావిలో పడ్డాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు అగ్ని మాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారి సహకారంతో ఆ యువకుడిని బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

రెండు కార్ల ఢీ : యువకుడి దుర్మరణం

పొదలకూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన పొదలకూరు మండలం మరుపూరు 7వ కిలోమీటర్ రాయి వద్ద గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పొదలకూరు పట్టణం రామ్‌నగర్ గేట్ సెంటర్‌కు చెందిన బాలు అనే యువకుడు కారులో నెల్లూరుకు వెళ్లి తిరిగి వస్తుండగా.. డక్కిలి నుంచి నెల్లూరు వెళ్తున్న మరో కారు మరుపూరు సమీపంలోని తెలుగుగంగ కాలువ వద్ద బలంగా ఢీకొంది. బాలుకు తీవ్రగాయాలవడంతో నెల్లూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మరొక కారు డ్రైవర్‌కు కాళ్లు విరిగినట్లు సమాచారం. డక్కిలి నుంచి నెల్లూరు వెళ్తున్న కారు డ్రైవర్ మద్యం సేవించి వేగంగా నడపడం వల్ల ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీవాల చోరీ యత్నం

● పోలీసుల అదుపులో నిందితులు

ఉదయగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కుర్రపల్లి గ్రామంలో జీవాల చోరీకి యత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులను గ్రామస్థులు గుర్తించి పోలీసులకు అప్పగించిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గొర్తుల వినోద్‌కుమార్ మేకల దొడ్డి వద్ద వైఎస్ఆర్ జిల్లా పోరుమామిళ్లకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఆటోలో వచ్చి జీవాలను చోరీ చేసేందుకు ప్రయత్నించారు. వీధికుక్కలు వారిని చూసి మొరగడంతో గ్రామస్థులు మేల్కొని గుర్తించారు. అనంతరం చాకచక్యంగా వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాన్ని, చోరీ ముఠా సభ్యులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గతంలో కూడా తనవి రెండు మేకలు చోరీకి గురయ్యాయని, వాటిని వీరే తీసుకెళ్లి ఉంటారని, మరలా చోరీ చేసేందుకు వచ్చి ఉంటారని జీవాల యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపడుతున్నారు.



పోలీస్‌స్టేషన్‌లో చోరీ ముఠా సభ్యుల ఆటో

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	120
స్కిన్ చికెన్	220
స్కిన్‌లెస్	244

కోడిగుడ్ల ధర (100): 520

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9539
వెండి కిలో ధర	రూ. 116900
వెండి ఒక గ్రాము	రూ.119.90

వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

కావలి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): వైసీపీలో బలమైన బీసీ నాయకుడు జనిగర్ల మహేంద్రయాదవ్ తదితరులు శుక్రవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో మహేంద్రయాదవ్‌తో పాటు మాజీ కౌన్సిలర్లు తోట శ్రీహరి, సమాధి రవి, నేతలు ఓ శ్రీనివాసులు, పల్లపు కొండలు, కస్య మల్లికార్జున, మామిడాల మధుమోహన్ తదితరులు టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే, ఎంపీ, రాష్ట్ర కనీస వేతనాల కార్పొరేషన్ ఛైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులరెడ్డిలు పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.

ఉత్సాహంగా పంద్రాగస్టు వేడుకలు

● కావలిలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ● ఊరూరా మువ్వన్నెల జెండా రెపరెపలు



కావలి : జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కందుకూరు : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కావలి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కావలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కావలికి వచ్చిన ఎంపీ స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి రూ.17.06 కోట్లతో చేపట్టనున్న ట్రంకురోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ట్రంకు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న ఐలవ్ కావలి సెల్ఫీ పాయింట్‌ను సందర్శించి జిల్లాలో ఎక్కడా లేని ఇలాంటి సెల్ఫీ పాయింట్ కావలికి తలమానికం అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేలాది మంది విద్యార్థులు, ప్రజల నడుమ 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేకే యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ఎంపీ, ఎమ్మెల్యేలు బహుమతులు ప్రదానం చేశారు. కావలి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను ఎమ్మెల్యే తన దృష్టికి తేవడంతో కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్‌గడ్కరీని కలిసి ట్రంకురోడ్డు విస్తరణకు కేంద్రం నుంచి రూ.17.06 కోట్లు మంజూరు చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన కార్పొరేషన్ ఛైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, జనసేన కావలి ఇన్‌చార్జి అళహరి సుధాకర్, కావలి ఆర్డీవో ఎం. సన్నీ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

● **కందుకూరు:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పామూరురోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, స్థానిక ఏరియా ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎన్సీసీ విద్యార్థులు గౌరవవందనం సమర్పించారు. మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కందుకూరు సబ్ కలెక్టరు కార్యాలయంలో నూతన సబ్‌కలెక్టరు దామెర హిమవంశీ, సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో డీఎస్పీ సీహెచ్‌వీ బాలసుబ్రహ్మణ్యం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహసీల్దారు లావణ్య, ఎంపీడీవో రత్నావలి, ఏవో అబ్దుల్‌రహీం, సీనియర్ సివిల్‌జడ్జి శోభారాణిలు ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. కళాశాలలు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శకుంతల, మున్సిపల్ కమిషనర్ కె. అనూష, సీఐ అన్వర్‌బాషా, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కె. విజయ్‌శ్రీనివాస్, టీడీపీ నాయకులు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గడ్డం మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు. ఓగూరు వద్ద నిర్వహిస్తున్న చినలాటిరిపి ప్రభుత్వ ఉద్యాన కళాశాలలో, టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెండా ఆవిష్కరించారు.

● **కావలి(టౌన్):** ఎందరో మహానుభావుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి అవార్డులు అందించి అభినందించారు. చిన్నారులు అందించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో తహసీల్దారు శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, పీ.అలేఖ్య, బీజేపీ నేత కందుకూరి సత్యం పాల్గొన్నారు.

● మున్సిపల్ కార్యాయలంలో నూతనంగా నిర్మించిన జండా దిమ్మెను శుక్రవారం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ జీ. శ్రాణ్‌కుమార్‌తో కలిసి జెండా ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన కార్మికులు, సిబ్బందిని సత్కరించి ప్రశంసా పత్రాలు అందచేశారు.

● జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ జెండా ఆవిష్కరించారు. బీజేపీ ఒకటవ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ కూడలి వద్ద జరిగిన జెండా ఆవిష్కరణలో తెలుగు సాంస్కృతిక అకాడమి ఛైర్మన్ ఆర్డీ విల్సన్, నేతలు కందుకూరి సత్యం, అమరా సుబ్బారావు, బ్రహ్మానందం, కంచర్ల మురళి, వీవీ రంగారెడ్డి, కమల, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. రెండవ పట్టణ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ అధ్యక్షతన జనతాపేటలో జెండా ఆవిష్కరించారు.

● మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ప్రతాప్‌కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

● వీఎస్‌యూ పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

● జేబీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి పాల్గొని జెండా వందనం చేశారు. అలాగే పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. పలు పాఠశాలల్లో ఎంఈవో గోవిందయ్య జెండా ఆవిష్కరించారు.

● రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఆర్డీవో వంశీకృష్ణ జాతీయ జెండా ఎగురవేసి ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక అక్సామసీద్ ఆవరణలో మౌలానా ముఫ్తీమోలానా సుహెల్ సాహెబ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు సర్దార్ కిర్మానీ, మొగల్ సలీంబేగ్, జిలానీ, కరిముల్లా హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

● **కావలిరూరల్:** మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రావణ్‌కుమార్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆలూరి కొండమ్మ, ఎంపీడీవో శ్రీదేవి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం కృష్ణారావు, 1, 2వ పట్టణ పోలీస్ స్టేషన్లలో సీఐలు ఫిరోజ్, గిరిబాబు, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ తిరుమలరెడ్డి, ముసునూరు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి జెండా ఆవిష్కరించారు.

● **జలదంకి:** మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. బ్రాహ్మణక్రాకలో జరిగిన వేడుకల్లో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని జెండా వందనం చేశారు. తహసీల్దారు ప్రమీల, ఎస్‌ఐ లతీఫున్నీసా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య జెండా ఎగురవేశారు.

● **అల్లూరు:** మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రజనీకాంత్, ఎస్‌ఐ శ్రీనివాసులురెడ్డి, సబ్ రిజిస్ట్రారు రవిజోసెఫ్, కమిషనర్ ఉమామహేశ్వరరావులు తమ కార్యాలయ ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. అన్ని సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

● **బిట్రగుంట:** బోగోలు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు, పాఠశాలు, కళాశాలల్లో త్రివర్ణ పతాకాని ఎగుర వేశారు. తహసీల్దారు సానా శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, డాక్టర్ రామకృష్ణ, ఎస్‌ఐ ప్రభాకరరావులు ఆయా కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. పంచాయతీ కార్యాలయాలో కార్యదర్శులు, సర్పంచులు, రైల్వే ఫుట్‌బాల్ క్రీడామైదానంలో బిట్రగుంట వాకర్స్ సభ్యులు, బోగోలులో వ్యాపారులు, రైల్వే పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్‌ఎస్‌ఆర్ కళాశాలో జెండా పండుగ జరుపుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు వీరాల శ్రీనివాసులు పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నేతలు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రామోహన్‌రెడ్డి, వేంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● దగదర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జెండా పండుగ జరుపుకున్నారు. తహసీల్దారు కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ జంపాని కుమార్ తమ కార్యాలయాలలో జెండా ఆవిష్కరించారు. జడ్పీ హైస్కూలో ప్రధానోపాధ్యాయుడు మారుతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ యువనేత ఎం.భాను చందర్ నాయుడు పాల్గొని జండా ఆవిష్కరించారు. తాను తయారు చేయించిన ఐడీ కార్డులను విద్యార్థులకు పంపిణీ చేశారు. టీడీపీ నేతలు కృష్ణ, వేంకటేశ్వర్లు, గిరీష్, నజీర్, సూరిబాబు పాల్గొన్నారు.

● **కొండాపురం:** తహసీల్దారు సురేష్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో శేషసాయి, ఎంఈవో 1, 2లు రవికుమార్, ఆనందరావు, ఎస్‌ఐ మాల్యాద్రి ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.

● **లింగసముద్రం:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం.కోటేశ్వరరావు, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో-1 కె మాల్యాద్రి, పీహెచ్‌సీలో సీహెచ్‌వో జీ.శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఎం నారాయణ, కేజీబీవీలో ప్రత్యేక అధికారి జ్యోతి జెండా ఆవిష్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పీ.గురునాథం స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కే.శ్రీనివాసులు, ఎంఈవో-2 ఎంవీ శివకుమార్, టీడీపీ నాయకులు అడపా రంగయ్య, జీ.ప్రసాద్, ఎం.రామారావు, యు.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● **వలేటివారిపాలెం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక జెండా ఆవిష్కరించారు. తహసీల్దారు నయీంఅహ్మద్, ఎంఈవో మల్లికార్జునరావు, ఎస్‌ఐ మరిదినాయుడు, వారి కార్యాలయాల వద్ద, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ తాటికొండ మధుబాబు, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ శివశిద్దప్ప, పశువైద్యశాలలో ఏడీ ఎంతోటి చెన్నకేశవులు, బీసీ హస్టల్‌లో వార్డెన్ మాల్యాద్రి, వలేటివారిపాలెం హైస్కూల్‌లో హెచ్‌ఎం కమల్‌కుమార్, చుండి మోడల్‌లో ఎస్‌ఎంసీ ఛైర్మన్ బొమ్మినేని అంకయ్య జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ ఇటూరి భారతి, టీడీపీ మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నేతలు వలేటి మధుసూదన్‌రావు, ఇంటూరి హరిబాబు, వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరరావు, కాకుమాను ఆంజనేయులు పాల్గొన్నారు.

● **గుడ్లూరు :** పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకట్రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు విజయభాస్కర్ జెండా ఎగురవేశారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ ఛైర్మన్ ఆర్.మహేంద్ర జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణ ఆకట్టుకుంది.

● **కలిగిరి:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మెట్టుకూరు శిరీష, ఎంపీడీఓ ప్రత్యూష, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం గిరీష్, మండల విద్యావనరుల కార్యాలయంలో ఎంఈవో సురేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఉమాశంకర్‌లు జాతీయ పతాకం ఎగురవేశారు.

● **ఉలవపాడు:** మండంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో సురేష్, ఎస్‌ఐ అంకమ్మ, ఆయా కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఉలవపాడు, కరేడు ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాది 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు, బంగారు పతకాలు అందజేశారు.

‘స్త్రీశక్తి’తో మహిళల కళ్లలో ఆనందం : ఎమ్మెల్యే

కావలి(టౌన్), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళాభ్యున్నతే చంద్ర బాబు ఆశయమని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కావలి ఆర్టీసీ డిపో వద్ద స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకంతో మహిళల కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఆదినారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అలేఖ్య, టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి

● **కందుకూరు(ఆంధ్రజ్యోతి):** సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాతి అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం సాయంత్రం రాష్ట్రప్రభుత్వం స్త్రీశక్తి పేరుతో ప్రకటించిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా జారీచేశారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే ఆర్టీసీ బస్సులో మోపాడు వరకు ప్రయాణించారు. కార్యక్రమంలో డిపో మేనేజరు ఆర్. శ్రీనివాసులు, టీడీపీ నాయకులు దామా మల్లేశ్వరరావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం మహిళలకు ఓ వరం

● **కొండాపురం(ఆంధ్రజ్యోతి):** స్త్రీశక్తి పథకం మహిళలకు వరమని మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరరావు అన్నారు. మండలంలోని సాయిపేట పంచాయతీ మక్కెనవారిపాలెం గ్రామంలో కందుకూరు- ఇస్కపాలెం బస్సును స్థానిక మహిళలతో కలసి ఆయన ప్రారంభించారు. జిల్లా టెలికం బోర్డు మెంబరు తాటికొండ అనూష, కుంకు జయలక్ష్మి, చిమ్మిలి శ్రీదేవి పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

ఉలవపాడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మన్నేటికోటకు చెందిన ఉపాధి ఇమీ ఫీల్డ్ అసిస్టెంట్ గద్దగుంట శ్రీనివాసులు గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఎంపీడీవో బీ సురేష్, ఏపీడీ బాబురావు, ఏపీఎం అబ్దుల్లా, తోటి ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేటీలు శుక్రవారం శ్రీనివాసుల మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల కింద రూ.15000 అందచేశారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

లింగసముద్రం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదపవని జడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జస్వంత్, టీ.అశోక్, ఎం.బాలచందులకు దాతలు నగదు బహుమతులు అందజేశారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హెచ్‌ఎం టీ.శ్రీనివాసులు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ డీ రమలు జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఎం మరియమ్మ, గ్రామ పెద్దలు జీ.సాంబయ్య, ఎస్‌డి నాయబ్‌రసూల్, రామిశెట్టి మాలకొండయ్య, షేక్ రసూల్ అహమ్మద్, ఉపాధ్యాయులు కిలారి వెంకటేశ్వర్లు, కె రమేష్, వైస్ ఛైర్మన్ ఎం రవి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు, మైక్‌సెట్ వితరణ

వలేటివారిపాలెం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : మండలంలోని చుండి మోడల్ ప్రైమరీ స్కూల్‌కు ఆదే గ్రామానికి చెదిన దాతలు కామినేని వీరయ్య, చొప్పర రాఘవులు చెరో పది కుర్చీలు, చెరువుపల్లి హనుమంతరావు మైక్‌సెట్‌ను హెచ్‌ఎం సోమినేని రవిచంద్రబాబుకు శుక్రవారం అందజేశారు.

మహిళపై దాడి

కొండాపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మహిళపై వ్యక్తి దాడి చేసిన ఘటన మర్రిగుంటలో గురువారం రాత్రి జరిగింది. శుక్రవారం బాధి తురాలు మార్లాటి ధనమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కథనం మేరకు.. డ్రైనేజీ కాలువ విషయంపై జరిగిన వివాదంలో ధనమ్మ ఇంట్లో ఉండగా అదే గ్రామానికి చెందిన రాగి వెంకటేశ్వర్లు, రాగి తిరుపాలు, రాగి లక్ష్మిలు కత్తితో, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో ధనమ్మకు గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదుచేసి విచారిస్తున్నామని ఎస్ మాల్యాద్రి తెలిపారు.

సరస్వతీ విగ్రహం ఆవిష్కరణ

కావలి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 15వ వార్డు ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నెల్లూరు పార్లమెంట్ తెలుగురైతు ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు తన సొంత నిధులు వెచ్చించి సరస్వతీ విగ్రహం ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్నాథ్, ఉపాధ్యాయులతో కలిసి ఆ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ ప్రసాద్, రామకృష్ణ, రమేష్, రహంతుల్లా, ఈశ్వరి, గోవిందమ్మ, రఫీ, టీడీపీ నాయకులు మురళీ, వెంకటేశ్వర్లు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ

కలిగిరి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుడుమలదిన్నెపాడు పీఏసీఎస్ అధ్యక్షుడిగా బాసిం నరసింహులునాయుడు, సభ్యులుగా మార్తుల కొండారెడ్డి, దబ్బుగుంట మాలకొండయ్యలు, సిద్దనకొండూరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా మెట్టుకూరు కృష్ణజీవిరెడ్డి, సభ్యులుగా రాయల కొండపనాయుడు, షేక్ మౌలాలి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

దుత్తలూరు(ఉదయగిరి), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దుత్తలూరు సెంటర్‌లో జరుగుతున్న బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్న సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకొంది.. వారు తెలిపిన వివరాల మేరకు.. సెంటర్‌లోని నందిపాడు మార్గంలో ఓ నివాసంలో బాల్య వివాహం జరుగుతోందని అధికారులకు సమాచారం అందింది. దీంతో తహసీల్దారు నాగరాజు, ఉదయగిరి ఎస్‌ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఐసీడీఎస్ అధికారులు వివాహం జరుగుతున్న నివాసం వద్దకు చేరుకుని విచారణ చేపట్టారు. ఇరువర్గాల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. నిబంధనలు అతిక్రమించి వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు



ఆత్మకూరు: తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీవో పావని



ఉదయగిరి తహసీల్దారు కార్యాలయ ఆవరణలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న తహసీల్దారు తదితరులు

ఆత్మకూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి గంగాప్రసాద్, టీడీపీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి కరటంపాటి సుధాకర్, పలువురు మున్సిపల్ కౌనిలర్లు, మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో బి పావని జెండాను ఆవిష్కరించారు. ముందుగా ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దారు పద్మజాకుమారి, వీఆర్వోలు పాల్గొన్నారు. ఎంపీడీవో, వెలుగు కార్యాలయాల్లో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి రఫీఖాన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కె వేణుగోపాల్, పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ జి గంగాధర్ జెండాను ఎగురవేశారు. ఎస్‌ఐలు షేక్ జిలాని, సాయిప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎల్‌ఆర్‌పల్లిలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆవాసియా అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్‌లో ఎంఈవో అనంతలక్ష్మీ జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీవోడి ముద్దా కృపారావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఆర్డీవో, ఐసీడీఎస్, మార్కెట్‌యార్డ్, ఏబీసీడబ్ల్యువో, ఏఎస్‌డబ్ల్యువో, వ్యవసాయ శాఖ, ఎంఈవో, జలవనరుల శాఖ. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎక్సైజ్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, అటవీశాఖ, ఐసీడీఎస్ ప్రాజెక్టు, విద్యుత్ శాఖ, ఐకెపి, సబ్‌రిజిస్ట్రార్, ట్రెజరీ, తదితర కార్యాలయాలు, సచివాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

● **సంగం :** తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లానాయిక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మావతమ్మ, ఎంపీడీవో షాలెట్, సర్కిల్ కార్యాలయంలో సీఐ వేమారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగార్జున్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ వినయ్‌కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ మన్మధరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. అన్ని పంచాయతీల్లో ఆయా సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు.

● **చేజర్ల:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి విజయ భాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడీవో జి అమర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ తిరుమలరావు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మురళి, చేజర్ల పీహెచ్‌సీలో డా. మెహబత్, డా. అంశుధర్, సిబ్బంది, పీఏసీఎస్‌లో సొసైటీ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో హిమబిందు, చిత్తలూరు పీహెచ్‌సీలో స్థానిక నాయకులు మోదేపల్లి పెంచలనాయుడు, డా. నవీన్, డా. నరసింహరావు, లుంబిని విద్యాలయంలో కరస్పాండెంట్ రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే అన్ని పాఠశాలలు, సచివాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

● **కలువాయి:** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, తహసీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దారు వెంకటేశ్వర్లు, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ కోటయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హైస్కూల్ ప్లస్‌లో గత ఏడాది ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రతిభ కనబరచిన పి ఉషారాణి, డి పూజితకు నెల్లూరులోని కిమ్స్ వైద్యశాల ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె బాలకొండయ్య ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున జడ్పీటీసీ బి అనిల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం, ఆయన సతీమణి నళినమ్మ పాల్గొన్నారు.

● **అనంతసాగరం:** తహసీల్దారు కార్యాలయం వద్ద ఎంఆర్‌వో జయవర్ధన్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, గ్రంథాలయంలో గ్రంథపాలకుడు నారాయణరావు జెండాను ఆవిష్కరించారు.

● **ఏఎస్ పేట:** తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు అనిల్ కుమార్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపీపీ పద్మజారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సైదులు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో జ్యోతి, నాయబ్‌రసూల్ దర్గాలోని వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో ఈవో హుసేన్, రాజవోలు సొసైటీ కార్యాలయంలో చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సురేష్‌బాబు, అన్ని పాఠశాలల్లో హెచ్‌ఎమ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

● **ఉదయగిరి :** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి అంజయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎల్ రామ్మోహన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అప్పాజీ, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాసులు, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్ నారాయణస్వామి, వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ కృష్ణారెడ్డిలు జెండా ఎగురవేశారు.

● **దుత్తలూరు:** తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయ, ఎంఈవో, ఉపాధిహామీ, పోలీస్‌స్టేషన్‌లతోపాటు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాల యంలో తహసీల్దారు నాగరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● **వరికుంటపాడు(ఉదయగిరి రూరల్):** స్థానిక సొసైటీ కార్యాలయంలో ఛైర్మన్ గుర్రం గోపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు హేమంత్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రఘునాథ్, వైద్యశాలలో వైద్యధికారి కరీష్మా, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుధాకర్‌రావు, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోలు కొండయ్య, రమణయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సునీల్, ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో నిర్వాహకులు చంచల ఓబయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదనరావు, జడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, యూనిట్ ఇన్‌చార్జి నాదిండ్ల రాజేంద్ర, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్, వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, సొసైటీ డెరెక్టర్లు మానం కొండలరావు, మేడిద వెంకటేశ్వర్లు, ఎంపీడీ గోపిశ్రీనివాస్ పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● **వింజమూరు :** మండల తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు హమీద్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ కార్యాలయంలో నూతన ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లుయాదవ్, మాశిలామణి హాస్పిటల్ ఆవరణలో డాక్టర్ మాశిలామణి జెండా ఆవిష్కరించారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




ఆత్మకూరులో ఉచిత బస్సును ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ

ఆత్మకూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలుచేస్తోందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద శుక్రవారం ఆమె పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి స్త్రీశక్తి పథకం కింద ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. బస్సుల్లో ఆధార్, రేషన్, ఓటరు కార్డుల్లో ఏదోకటి చూపిస్తే జీరో ఫేర్ టికెట్ ఇస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య, సోమశిల ప్రాజెక్ట్ ఛైర్మన్ కేశవచౌదరి, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, టీడీపీ నాయకులు పులిమి శైలజారెడ్డి, చంద్రా వెంకట సుబ్బానాయుడు, దావా పెంచలరావు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మెట్టుకూరు కృష్ణారెడ్డి, రామస్వామిపల్లి మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం శివకేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకం నారీమణులకు వరం

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు

ఉదయగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీశక్తి పథకం నారీమణులకు ఓ వరం లాంటిదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్త్రీశక్తి పథకం (ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం)లో భాగంగా కలిగిరి ఎంపీపీ మెట్టుకూరి శిరీష, డిప్యూటీ సీటీఎం రమేష్, టీడీపీ నాయకులు, డిపో అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, సొసైటీ, గండిపాళెం జలాశయ ఛైర్మన్లు గడ్డం వెంకటేశ్వర్లు, కెవీ రంగారావు, ఏ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు రియాజ్, ఎల్‌సీ రమణారెడ్డి, జ్యోతి, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, తుమ్మల కిరణ్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మేయర్ మౌర్యకు జీరో టిక్కెట్ అందజేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మహిళలకు ఉచిత ప్రయాణం

- తిరుపతిలో జెండా ఊపిన మంత్రి ఆనం
- మిగిలిన డిపోల్లో ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యేలు







చంద్రగిరి ఎమ్మెల్యే నానీ డ్రైవింగ్ - టిక్కెట్లు ఇస్తున్న సుధారెడ్డి

తిరుపతి/తిరుపతి(ఆర్టీసీ), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 'స్త్రీ శక్తి' పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం సాయంత్రం 5.20 గంటలకు తిరుపతి ఆర్టీసీ బస్టాండు ఆవరణలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రెండు ఎక్స్‌ప్రెస్‌లు, రెండు పల్లె వెలుగు సర్వీసులను ప్రారంభించారు. వాటిలో తిరుపతి-అప్పలాయగుంట పల్లెవెలుగు బస్సులో మంత్రి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జేసీ శుభమ్ బన్సాల్, కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, హస్తకళల కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, డీపీటీవో జగదీష్, డిపో మేనేజర్ బాలాజీ తదితరులు ప్రయాణించారు. బస్సులో తొలి జీరో టికెట్‌ను కమిషనర్ మౌర్యకు మంత్రి అందజేశారు. జిల్లాలో 356 బస్సుల్లో.. 136 మార్గాల్లో ఈ పథకం అమలవుతుందన్నారు. ఒక మహిళకు నెలకు సుమారు రూ.1,050 ఆదా అవుతుందన్నారు. మంగళంలోని ఆర్టీఏ కార్యాలయం ఎదుట తిరుపతి-తిరుచానూరు పల్లె వెలుగు బస్సు సర్వీసును చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ ప్రారంభించి.. బస్సు నడిపారు. ఆయన భార్య సుధారెడ్డి జీరో టిక్కెట్లు ఇచ్చారు. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి బస్సు నడపగా.. ఆయన తల్లి బృందమ్మ మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. వెంకటగిరి పాత బస్టాండులో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు ఆర్టీసీ బస్టాండులో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, సూళ్ళూరుపేట ఆర్టీసీ బస్టాండులో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రారంభించారు. పుత్తూరులో ఉదయాన్నే ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు.

సత్యవేడులో పట్టుబట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే

పిచ్చాటూరులో ఉచిత ప్రయాణం ప్రారంభించేలా ఎమ్మెల్యే ఆదిమూలం కార్యక్రమం ఖరారైంది. దీంతో సత్యవేడులో టీడీపీ సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి, నరసింహ యాదవ్ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తారనే ప్రచారం జరిగింది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సత్యవేడులో స్వాతంత్ర దిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే.. సాయంత్రం దాకా అక్కడే ఉండి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు.





బస్సు నడుపుతున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి - మహిళలతో కలిసి ప్రయాణిస్తున్న బృందమ్మ

మురిసిన మువ్వన్నెల జెండా

- ఎస్వీయూ స్టేడియంలో అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు
- 391మందికి ప్రశంసాపత్రాలు



జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, చిత్రంలో కలెక్టర్, ఎస్పీ తదితరులు



ప్రథమ బహుమతి



ద్వితీయ బహుమతి



తృతీయ బహుమతి

తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మువ్వన్నెల జెండా మురిసింది. ప్రభుత్వ.. ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు, ఊరూరా రెపరెపలాడింది. తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియంలో 79వ స్వాతంత్ర్య దిన వేడుకలను శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఎస్వీయూ స్టేడియానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధనరాజుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 391 మందికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా పోలీసు దళాల కవాతు, అతిథులకు జాగిలాలు పుష్పగుచ్ఛం ఇవ్వడం, నేరస్థులను పట్టుకునే విన్యాసాలు.. అగ్నిమాపక శాఖ వాటర్ విన్యాసాలు (త్రివర్ణరంగులు) అబ్బురపరిచాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తిని, ఐక్యతాభావాన్ని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. వీరిని మంత్రి, కలెక్టర్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్యాణ చక్రవర్తి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు నరసింహయాదవ్, పసుపులేటి హరిప్రసాద్, చంద్ర, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలకసంస్థ కమిషనరు మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, డీఆర్వో నరసింహులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

కార్పొరేషన్ శకటానికి ప్రథమ బహుమతి

ప్రభుత్వ శాఖల ప్రగతిని తెలియజేస్తూ 11 శకటాలను ప్రదర్శించారు. వీటిలో నగరపాలకసంస్థ శకటానికి ప్రథమ.. చేనేత, హస్తకళలు, కొయ్యబొమ్మలు వంటి రూపకల్పనతో ప్రదర్శించిన డీఆర్‌డీఏ మెప్మా శకటానికి ద్వితీయ.. అన్నదాత సుఖీభవ.. సుపరిపాలనలో తొలి అడుగు అంశంతో రూపుదిద్దుకున్న వ్యవసాయ శకటానికి తృతీయ బహుమతులు లభించాయి. ఆయా శాఖల అధికారులకు బహుమతులు అందించారు.











స్టాళ్లు.. మెగా చెక్కుల పంపిణీ

అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలపై 12 ప్రభుత్వ శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. డీఆర్‌డీఏ సెర్ప్ ద్వారా 410 మహిళా సంఘాలకు (38,090మంది) రూ.700.64 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులను కలెక్టర్ వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. స్త్రీనిధి పథకం కింద 2,990సంఘాలకు (14,934మంది) రూ.103..10కోట్లు, మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారుల ప్రోత్సాహ పథకం కింద 2,006మందికి రూ.31కోట్లు, ఉన్నత పథకం కింది 282మందికిరూ.2.24కోట్లు, పది మందికి గుడ్లబండ్ల పంపిణీ కింద రూ.5కోట్లుమంజూరు, మొత్తం 3,400 సంఘాలకు చెందిన 55,322మందికి రూ.841.98కోట్లు మంజూరు, డీఆర్‌డీఏ మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీ పథకం కింద 1,146 సంఘాలకు (11,460మంది) రూ.181.34కోట్ల మెగా చెక్కులను అందించారు.

పోరాట స్ఫూర్తితో.. జిల్లా అభివృద్ధి

- స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి పిలుపు
- ఐదేళ్లలో తలసరి ఆదాయం ఆరు లక్షలు దాటుతుందన్న ఆనం

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో జిల్లాను అభివృద్ధి పటంలో ఉన్నతంగా నిలిపేందుకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర దేవదాయశాఖ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపిచ్చారు. శుక్రవారం తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియంలో నిర్వహించిన వేడుకలకు ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లాలో పారదర్శక పాలన అందించడంలో యంత్రాంగం చూపిస్తున్న శ్రద్ధ ప్రశంసనీయమన్నారు. వివిధ రంగాల్లో జిల్లాలో జరుగుతున్న పనులను మంత్రి ఆనం వివరించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కింద జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ప్రణాళికలు తయారు చేశామన్నారు. ప్రస్తుతమున్న జిల్లా స్థూల ఉత్పత్తి రూ.91,478 కోట్ల నుంచీ రూ. 12,69,633 కోట్లకు పెరిగేలా లక్ష్యాలను నిర్దేశించుకున్నామన్నారు. జిల్లా తలసరి ఆదాయం 2028-29 నాటికి రూ.6,01,297కు చేరుతుందన్న అంచనా ఉందన్నారు. 80,477 బంగారు కుటుంబాలను గుర్తించగా, 60,997 కుటుంబాలను 6,197 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని వివరించారు. అన్నదాతా సుఖీభవ కింద జిల్లాలో 1.54 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.105.18 కోట్లు జమ చేశామన్నారు. 36 మంది రైతులకు శిక్షణ ఇచ్చి 80 శాతం రాయితీ కింద రూ.2.82 కోట్లతో 36 డ్రోన్లు ఇచ్చామన్నారు. గోకులం పథకం కింద 90 శాతం సబ్సిడీతో 1286 షెడ్లు నిర్మించినట్లు తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక, పర్యాటక పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందన్న ఆయన.. ఈ ఏడాది 5886 ఎంఎస్‌ఎంఈల ద్వారా రూ.191 కోట్ల పెట్టుబడులతో 12 వేల మందికి ఉపాధి చూపినట్లు తెలిపారు. తూపిలిపాలెంలో బీచ్ టూరిజం అభివృద్ధి కోసం 20 ఎకరాలు సేకరిస్తున్నామన్నారు. వీసీఐసీ ప్రాజెక్టు కింద కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి నుంచీ మేనకూరు సెజ్ వరకూ ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణానికి రూ. 162 కోట్లు మంజూరైందన్నారు.



సముద్ర నాచు పెంపకం

వాకాడు మండలం కొండూరుపాలెం, అంజలాపురం గ్రామాల సముద్రతీర ప్రాంతంలో సముద్ర నాచు పెంపకానికి అనువుగా వుందని గుర్తించామని మంత్రి ఆనం తెలిపారు. ఈ నెలలోనే పైలెట్ ప్రాజెక్టు ప్రారంభిస్తామన్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి 613 మోడల్ ప్రైమరీ పాఠశాల్లో అన్ని రకాల సదుపాయాలనూ కల్పించడం జరుగుతోందంటూ.. ఈ ఏడాది ప్రతిభ చాటిన విద్యార్థులకు అందించిన సాయం వివరాలు తెలిపారు.

తిరుపతి, తిరుమలకు హంద్రీ నీరు

తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 1.24 లక్షల ఎకరాలకు నీరందిస్తున్నామని మంత్రి చెప్పారు. అల్తూరుపాడు లిఫ్ట్, ఎస్ఎస్ఎల్‌సీ 17 ప్యాకేజీ, మేర్లపాక లిఫ్ట్ పథకాల పనులను పూర్తి చేసి జిల్లాలో 1.44 లక్షల ఎకరాలకు సాగు, 7.50 లక్షల జనాభాకు తాగునీరు అందిస్తామన్నారు. మూలపల్లి లిఫ్ట్ పథకం కింద ఆయకట్టు నీటితో పాటు తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. దానికోసం హెచ్ఎన్ఎస్ఎస్ నీవా బ్రాంచి కెనాల్ నుంచీ 4 చెరువులకు, కళ్యాణి డ్యామ్‌కు లిఫ్ట్ ద్వారా నీటిని అందించడానికి రూ. 127 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయన్నారు.

రెండు చోట్ల తుడా లేఔట్లు

మధ్య తరగతి ప్రజల కోసం మామండూరు, కీలపట్టు వద్ద తుడ ఆధ్వర్యంలో ఎంఐజీ లే ఔట్లను ప్రతిపాదించామని, ఇపుడు మౌళిక సదుపాయాలు కల్పించే పనులు జరుగుతున్నాయన్నారు. గొల్లవానికుంటలో క్రికెట్ స్టేడియాన్ని త్వరలో వినియోగంలోకి తెస్తామన్నారు.

ఈ ఏడాది మరో మూడు ప్రయోగాలు

- అక్టోబరులో గగన్‌యాన్-జీ1 మిషన్
- డిసెంబరు లోపు ఈవోఎస్, బ్లూబర్డ్ ఉపగ్రహాలు
- షార్ డైరెక్టర్ పద్మకుమార్ వెల్లడి

సూళ్లూరుపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీహరికోటలోని షార్ నుంచి ఈ ఏడాది మరో మూడు భారీ ప్రయోగాలు చేపట్టనున్నామని షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్ తెలిపారు. షార్‌లోని భాస్కర అంతరిక్ష నివాస్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అక్టోబరులో గగన్‌యాన్-జీ 1 మిషన్ ప్రయోగం ఉంటుందని, దీనికి సంబంధించి పనులు షార్‌లో జరుగుతున్నాయని చెప్పారు. ఈ ఏడాది చివరిలోపు ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ద్వారా ఈవోఎస్ ఉపగ్రహం, ఎల్‌వీఎం3-ఎం6 ద్వారా బ్లూ బర్డ్ ఉపగ్రహ ప్రయోగాలు ఉంటాయన్నారు. జూలై 30న జీఎస్ఎల్వీ-ఎఫ్ 16 ద్వారా ఇస్రో-నాసా సంయుక్తంగా ప్రయోగించిన నిసార్ ఉపగ్రహ పనితీరు బాగుందన్నారు. వచ్చే ఏడాది మొదట్లో పీఎస్ఎల్వీ-సీ 62, సీ 63 ప్రయోగాలు ఉంటాయన్నారు. సవాళ్లతో కూడిన ఆ ప్రయోగాలన్నింటికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మూడో ప్రయోగ వేదిక నిర్మాణానికి సంబంధించి డిజైన్‌లో మార్పులు జరుగుతున్నాయని, ఆ తర్వాత టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. చంద్రయాన్-4 ప్రయోగానికి సంబంధించి కూడా డిజైన్లు జరుగుతున్నాయన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్ ప్రయోగం విజయవంతం కావడం భారత్ అంతరిక్ష కార్యక్రమాల్లో ప్రైవేట్ భాగస్వామ్యం పెరగడానికి దోహదమైందన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో మరిన్ని ప్రయోగాలు చేపడతామన్నారు. చంద్రయాన్-4, మానవ సహిత ప్రయోగాలతో పాటు అంతరిక్షంలో 2035 కల్లా భారతీయ స్పేస్ పోర్టు నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఏ డిప్యూటీ డైరెక్టర్ గోపీకృష్ణ, పబ్లికేషన్ పబ్లిసిటీ అధికారి భాస్కరన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు





ప్రజల భాగస్వామ్యంతో
విస్తృతంగా సనాతన ధర్మప్రచారం



- టీటీడీలో అన్యమత ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాం
- ఏఐ టెక్నాలజీతో మరింత త్వరగా శ్రీవారి దర్శనం
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడి

తిరుపతి/తిరుపతి (కల్చరల్), ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరి భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా తిరుపతిలోని టీటీడీ ఏడీ భవనంలోని పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి, భద్రతా సిబ్బంది గౌరవవందనాన్ని స్వీకరించి ఉద్యోగులు, భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. భక్తులకు అన్నప్రసాదాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదాలను నాణ్యతగా అందిస్తున్నామన్నారు. తిరుమలలో యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీరు, ఆహారపదార్థాలు, ముడిసరుకులు, నెయ్యి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిక్షించేందుకు నూతన ల్యాబ్‌కు స్థలం కేటాయించామన్నారు. టీటీడీలోని కొందరు అన్యమత ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టామని, వాళ్లకు స్వచ్ఛంద పదవీ విరమణ ఇచ్చేందుకు బోర్డు కూడా ఆమోదం తెలిపిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో మరింత త్వరగా స్వామి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతీయ నాయకుల స్ఫూర్తితో భక్తులకు విశేష సేవలు అందిద్దామని టీటీడీ ఈవో శ్యామలరావు పిలుపునిచ్చారు. రానున్న బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించామన్నారు. టీటీడీ సేవల్లో సైబర్ మోసాల నియంత్రణకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమలలో భక్తులకు ప్రీమియం, బడ్జెట్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

310 మందికి వెండి డాలర్లు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 41 మంది అధికారులు, 278 మంది ఉద్యోగులకు శ్రీవారి వెండి డాలర్‌తోపాటు ప్రశంసాపత్రాన్ని అందించారు. టీటీడీ విద్యాసంస్థల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్‌సీసీ విద్యార్థిని విద్యార్థులు గుర్రాలపై స్వారీ విన్యాసాలు, భద్రతాపరంగా జాగిలాల ప్రదర్శన అబ్బురపరిచాయి. అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు అసక్తికరంగా సాగాయి.

షార్‌లో స్వాతంత్ర్య సంబరం

సూళ్లూరుపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): షార్‌లోని అంతరిక్ష కేంద్రీయ పాఠశాల మైదానంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐఎస్ఎఫ్ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. దేశం గర్వించేలా 'ఆపరేషన్ సిందూర్' జరిగిందన్నారు. కాగా, ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలో సీఐఎస్ఎఫ్ సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. అసోసియేట్ డైరెక్టర్ ముత్తు చెర్రియన్, ఎంఎస్ఏ డిప్యూటీ డైరెక్టర్ గోపీకృష్ణ, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సంజిత్ సింగ్, అంతరిక్ష కేంద్రీయ పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, షార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న షార్ డైరెక్టర్



ఇది బీటీ రోడ్డే!

అడుగడుగునా గుంతలు, బురదమయం
అధ్వానంగా పాలచ్చూరు గిరిజనకాలనీ దారి



కప్పగుంటకండ్రిగ వద్ద బురదమయంగా ఉన్న బీటీ రోడ్డు

పెళ్లకూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పెళ్లకూరు మండల పరిధిలోని జాతీయ రహదారి నుంచి పెసలగుర్రప్పతోట, కప్పగుంటకండ్రిగ, పాలచ్చూరు గిరిజన కాలనీ మీదుగా పది గ్రామాలకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వానంగా ఉంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై నీళ్లు నిలిచి కుంటలను తలపిస్తుండడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. నేదురుమల్లి జనార్దనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1992లో నిర్మించిన ఈ బీటీ రోడ్డుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2014లో మరమ్మతులు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్డు గుంతలు పడిన చోట ప్యాచ్ వర్కులు కూడా చేయలేదు. తారురోడ్డు అయినప్పటికీ ఎక్కడా ఆ ఆనవాళ్లు కనిపించని రీతిలో దెబ్బతింది. అడుగడుగునా గుంతలు పడి బురదమయం కావడంతో రాకపోకలు సాగించడానికి జనం తీవ్ర అవస్థలు పడుతుతున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటున్నా పట్టించుకునేవారే లేరు. రహదారిపై నడవాలన్నా నరకాన్ని తలపిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళలకు పెద్దపీట: పాశం



ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరు ఆర్టీసీ బస్టాండులో స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను సీఎం చంద్రబాబు అమలు పరుస్తూ మహిళ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారన్నారు. సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే 5 పథకాలను అమలుచేయడం జరిగిందన్నారు. ఇందులో తల్లికి వందనం, దీపం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాల్లో మహిళలకే ప్రాధాన్యం కల్పించార న్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సీటీ ఆర్డనరి, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎస్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ గీతాకుమారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డీఎం వెంకటేశ్వర్లు, నాయకులు నెల్లబల్లి భాస్కర్‌రెడ్డి, కిషోర్ నాయుడు, ఆరికట్ల మస్తాన్ నాయుడు, వెంకటేశ్వర్లురాజు, మట్టం శ్రావణి, లీలావతి, అబ్దుల్‌రహీం, బిల్లు చెంచురామయ్య, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, అల్లూరు కరుణాకర్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకం మహిళలకు వరం: కురుగొండ్ల



మహిళా ప్రయాణికులు జీరో ఫేర్ టికెట్ ఇస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం లాంటిదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం వెంకటగిరి బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని ఆయన ఆయన ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్ అందజేసి బస్సులోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రసాదరావు, ఆర్టీసీ డీఎం రామకృష్ణ, మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు రత్నం, నెల్లూరు డీసీఎంఎస్ ఛైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు జన్ని రమణయ్య, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరాందాస్ గంగాధరం, ఏఎంసీ మాజీ ఛైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు, వెంకటగిరి సొసైటీ అధ్యక్షుడు పప్పు చంద్రమౌళిరెడ్డి, పోలేరమ్మ దేవస్థానం మాజీ ఛైర్మన్ గొల్లగుంట మురళీకృష్ణ, అవ్వారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్నాం: విజయశ్రీ



ఫ్రీ బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండు వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు. జీవో ఫేర్ టికెట్‌తో ఎమ్మెల్యే కొంతదూరం బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్మయి, తహసీల్దార్ గోపినాథ్ రెడ్డి, డిపో మేనేజర్ మల్లికార్జున, టీడీపీ నాయకులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, మాధవనాయుడు, శ్రీనివాసులు, పళణి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి



వెంకటగిరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, ఛైర్మన్ శ్రీమంత్ రెడ్డి



వెంకటగిరి టౌన్: 9వ బెటాలియన్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఇన్‌ఛార్జి కమాండెంట్ ఈఎస్ఎస్ ప్రసాద్



నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఛైర్‌పర్సన్ దీపిక, కమిషనర్ ఫజులుల్లా



చిల్లకూరులో తహసీల్దారు శ్రీనివాసులు జెండా వందనం





గూడూరులో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో శాంతి కపోతాలను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, సబ్‌కలెక్టర్ రాఘువేంద్రమీనా, డీఎస్పీ గీతాకుమారి - నాయుడుపేట కోర్టులో జాతీయ జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి మీనాక్షి, పక్కన కర్నూల్ సీబీఐ కోర్టు జడ్జి శోభారాణి

త్యాగధనుల పోరాటంతోనే స్వాతంత్ర్యం

గూడూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగధనుల పోరాటంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయనతో పాటు సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా, డీఎస్పీ గీతాకుమారి జాతీయ జెండా వంద నం చేశారు. వేదికపై నుంచి ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్, డీఎస్పీ శాంతిక పోతాలను ఎగురవేశారు. ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాశం సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దారు ప్రసాద్, డీఎల్‌పీవో వాణి, ఎంఈవో కాంచన, సీఐ శేఖర్‌బాబు, నాయకులు వెంకటేశ్వర్లురాజు, ఆరికట్ల మస్తాన్ నాయుడు, అబ్దుల్ రహీమ్, బిల్లు చెంచురామయ్య, మట్టం శ్రావణి, అల్లూరు కరుణాకర్‌రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, పెంచలయ్య, లీలావతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి: పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరాందాస్ గంగాధర్, పాఠశాల హెచ్‌ఎం రాధ, నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు జన్ని రమణయ్య, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పులికొల్లు రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బీరం రాజేశ్వరరావు, నాయకులు పప్పు చంద్రమౌళిరెడ్డి, అవ్వారు సత్యనారాయణ, వెంకటముని, మంకు ఆనంద్, చలపతి, రంగినేని రాజా, పరుచూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: మున్సిపల్ కార్యాలయంలో ఛైర్ పర్సన్ కటకం దీపిక, కమిషనర్ ఫజులుల్లా, కోర్టులో కర్నూలు సీబీఐ కోర్టు న్యాయమూర్తి శోభారాణి, నాయుడుపేట న్యాయమూర్తి మీనాక్షి సుందరి, జడ్పీ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీ, టీడీపీ నాయకులు నెలవల రాజేష్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, హెచ్‌ఎం మంజుల, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ చెంచుబాబు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు రాజేంద్ర, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, ఎంపీడీవో సురేష్‌బాబు, పోలీసుస్టేషనులో అర్బన్ సీఐ బాబీ, రూరల్ సీఐ సంగమేశ్వరరావు జెండా ఎగురవేశారు.

సూళ్లూరుపేట: మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ఛైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కిరణ్మయి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గోపినాథ్ రెడ్డి, పోలీసు స్టేషన్‌లో సీఐ మురళీకృష్ణ జాతీయ జెండా జెండాను ఎగురువేసి గౌరవ వందనం చేశారు.

చిట్టమూరు: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సతీష్ కుమార్, మండల కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ చిన్న బలరామయ్య, గునపాడు ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఎంఈవో 2 భూపయ్య, సొసైటీ కార్యాలయం వద్ద ఛైర్మన్ కస్తూరయ్య, చిట్టమూరు సచివాలయం వద్ద సర్పంచ్ మీదూరు కోటయ్య జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

డక్కిలి: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులు, మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోను రాజశేఖర్, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ బిందుప్రియ, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ శివశంకర్, వ్యయవసాయశాఖ కార్యాలయంలో ఏవో శిరీష జెండా ఎగరవేశారు.

చిల్లకూరు: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ సురేష్ జాతీయ జెండా ఎగురవేసి జెండాకు వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్‌ఐ పూర్ణ, వీఆర్‌వోలు రమణయ్య, శ్రీనివాసులు, బాలాజీ, భాస్కర్, ఉదయ్, సిబ్బంది పాల్గొన్నారు.

తడ: మండల కేంద్రంలోని రెవన్యూ కార్యాలయంలో తహసీల్దారు శరత్ బాబు, మండల కార్యాలయంలో ఎంపీడీవో శేఖర్‌నాయక్, ఎంపీపీ కొళవి రఘురెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కొండప్పనాయుడు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో మల్లికార్జున్‌రావు, పీహెచ్‌సీలో వైద్యులు కిషోర్, మస్తానయ్య జెండా ఎగురవేశారు. అలాగే మాంబట్టు సెజ్‌లో అపాచీ పరిశ్రమలో జనరల్ మేనేజర్, చైనా దేశస్థులు లూకాస్, నిప్పో పరిశ్రమలో ప్లాంట్‌హెడ్ నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు.

దొరవారిసత్రం: మండల కార్యాలయంలో వైస్‌ఎంపీపీ గోపాల్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శైలాకుమారి, విద్యాశాఖ కార్యాల యంలో ఎంఈవో మస్తానయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అజయ్‌కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు.

బాలాయపల్లి: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీ ల్దార్ విజయలక్ష్మి, మండల కార్యాలయంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో వినీల్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ గోపి, ప్రభుత్వాసత్రిలో వైద్యాధికారి వెంకటరెడ్డి, వెంగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ప్రిన్సిపాల్ కరుణకుమారి జెండా ఎగురవేసి వందనం చేశారు.

వెంకటగిరి టౌన్: మండల పరిధిలోని 9వ బెటాలియన్‌లో కమాండెంట్ ఈఎస్ఎస్ ప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తనూజా, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమణ, ఎస్‌ఐ ఏడుకొండలు, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ తులసీజ్యోతి, బీజేపీ కార్యలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు జాతీయ జెండా ఎగురవేశారు.

ఓజిలి: మండలంలోని పాఠశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు పద్మావతి, మండల కార్యలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ అరుణమ్మ, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో శైలజ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.

పెళ్లకూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ హరికృష్ణ, మండల కార్యలయంలో ఎంపీడీవో ప్రమీలారాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగరాజు, చిల్లకూరు గ్రామ సచివాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు పాపాడిరాజగోపాల్‌రెడ్డి, కందమూడి శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. చెంబేడు గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు కలివేటి నరసింహులు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు.

వాకాడు: రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు రఫీసయ్యద్, మండల కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ ప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కోట: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు జయజయరావు, మండల కార్యాలయంలో ఎంపీడీవో వేణు, ఎమ్మార్సీలో ఎంఈవో మస్తానయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ పవన్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో మునికుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.









జెండా వందనం చేస్తున్న పెళ్లకూరు ఎస్‌ఐ నాగరాజు, విద్యార్థులు - డక్కిలి ఎస్‌ఐ శివశంకర్, చిట్టమూరులో జెండా ఎగరవేస్తున్న తహసీల్దార్ సతీష్ కుమార్, కోటలో తహసీల్దారు జయజయరావు

అవార్డు గ్రహీతలకు సన్మానం



డీఈ వరప్రసాద్‌రెడ్డిని అభినందిస్తున్న ఈఈ శ్రీనివాసులు

నాయుడుపేట టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందుకున్న ఎస్పీడీసీఎల్ డీఈ కేవీ.వరప్రసాద్‌రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ శ్రీలతను ఈఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఏఈలు శివశంకర్, హరికృష్ణ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్‌కు సన్మానం

నాయుడుపేట టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీని గ్రామదేవత పోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ నానాబాల సుబ్బారావు, కమిటీ సభ్యులు శాలవాలతో సత్కరించారు.

సింగిల్ విండో ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ

చిల్లకూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): చిల్లకూరు సింగిల్ విండో ఛైర్మన్‌గా కొండా రామచంద్రారెడ్డి, సభ్యులుగా ఇరగ వీరరాఘవయ్య, దర్శి రమణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మాజీ ఛైర్మన్ పట్టాభి రామిరెడ్డి, సీఈవో రామయ్యానాయుడు పాల్గొన్నారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు

వెంకటగిరిటౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పద్మశాలి కల్యాణ మండపంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం నిర్వహించనున్నట్లు అలిమిలి మల్లిఖార్జున్ తెలిపారు.

మాంస దుకాణాల సీజ్

నాయుడుపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం నాడు నిబంధనలు పాటించని మాంస దుకాణాలను మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా సీజ్ చేశారు. అమ్మకాలకు సిద్ధంగా వున్న మాంసాన్ని వినియోగించకుండా బ్లీచింగ్ చేయించారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

నాయుడుపేట టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో కనబరచిన విద్యార్థులు ఏ.ప్రవళిక, కె.మనోజ్ఞ, ఎస్‌కే.చమేలి, వాసులకు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఉదయశంకర్, జిల్లా కార్యదర్శి పేర్నాటి వెంకటేశ్వర్లు ప్రోత్సాహక నగదు అందజేశారు. కార్యక్రమంలో బట్టా సుబ్రహహ్మణ్యం, ప్రమీలమ్మ పాల్గొన్నారు.



నగదు అందుకున్న విద్యార్థులతో విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు







విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు శుక్రవారం తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పెళ్లకూరు, గూడూరు తహసీల్దార్లు హరికృష్ణ, ప్రసాద్











జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యుత్‌శాఖ ఈఈ నరేంద్రరెడ్డి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, వెంకటగిరిలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయశ్రీ, నాయుడుపేట ఎక్సైజ్ సీఐ అరుణకుమారి, 9వ బెటాలియన్ కమాండెంట్ సాయిప్రసాద్ నుంచి ఉత్కృష్టసేవా పథకం అందుకుంటున్న కానిస్టేబుల్ యానాది నాయుడు